# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU


# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 15-09-2023**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-09-15 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2023-09-16 | 2023-09-17 | 2023-09-18 | 2023-09-19 | 2023-09-20 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 3.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 34.8 | 35.3 | 35.0 | 34.7 | 35.1 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 24.8 | 25.3 | 24.2 | 25.0 | 25.4 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 71 | 75 | 72 | 71 | 73 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 55 | 51 | 53 | 47 | 49 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 7 | 7 | 7 | 7 | 7 |
| గాలి దిశ (డిగ్రీ) | 270 | 250 | 250 | 250 | 270 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 3 | 5 | 4 | 4 | 3 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 34-35 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 24-26 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

నేలలో తగినంత తేమ ఉన్న చోట్ల రైతులు ఉలవ, అలసంద, అనుము పంటలు విత్తుకొనుటకు అనుకూలం.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుతం వేరుశనగలో ఆకుమచ్చ ఆశించడానికి అనుకూలం. నివారణగా ప్రోపికోనజోల్ 1 మి.లీ./ లీ. నీటికి చొ.న. పిచికారి చెయ్యాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఆకుముడత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| వేరుశనగ | • ప్రస్తుత వాతావరణంలో వేరుశనగ పంటలో రసం పీల్చు పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా అంతర్వాహిక కీటక నాశినులైన ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. (లేక) అసిఫేట్ 1.5 గ్రా. /లీ. నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు వేరుశనగ పంటలో అకుమచ్చ తెగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా ప్రొపికొనజోల్ 1 మి.లీ. / లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| హార్స్ గ్రామ్ | సెప్టెంబరు మాసం ఉలవ పంట విత్తుకొనుటకు అనుకూలం. ఉలవ పంట విత్తే రైతులు పి.డి.ఎం.-1, వి.జెడ్.ఎం.-1, పి.హెచ్.జి.-9, పి.హెచ్.జి.-62 వంటి రకాలను ఎన్నుకొని విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. విత్తు దూరం వరుసల మధ్య 30 సెం.మీ. మరియు మొక్కకు మొక్కకు మధ్య 10 సెం. మీ. ఉండేలా చూడాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మిరప | • ప్రస్తుతం మిరపలో నల్లి మరియు తామర పురుగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా ఫాసలోన్ (జోలోన్) 3 మి.లి. (లేక) డైఫెంతియురాన్ 1 గ్రా. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| టమోటా | • ప్రస్తుత వాతావరణం టమోటలో సూది పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా స్పైనోసాడ్ 0.3 మీ. లి.(లేక) లార్విన్ 1 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. • ప్రస్తుత వాతావరణం టమోట పంటలో బాక్టీరియా ఆకుమచ్చ తెగులు (లేక) ఎండు తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా కాపర్ హైడ్రాక్సైడ్ (కొసైడ్) 2.5-3 గ్రా./లీ. నీటికి చొ.న కలిపి పిచికారి చెయ్యాలి. |
| వంకాయలు | వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాండం మరియు కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేక) క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |